


PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక: 53 ఎడిటర్: రాపోలు లింగస్వామి 23-10-2026 శుక్రవారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## మొదటిసారి బిసిల లెక్క తేల్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

హైదరాబాద్: వందేళ్ల క్రితం బ్రిటీష్ వాళ్లు చేసిన కుల గణన మేం చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వందేళ్లలో ఎవరూ చేయని లెక్క తాము తేల్చామని అన్నారు. రవీంద్రభారతి లో పండగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు జరిగాయి. సాయన్న జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ప్రసంగించారు. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజ్ లదేనని, పండుగ సాయన్న జయంతి, వర్థంతిని అధికారికంగా నిర్వహిస్తామని తెలియజేశారు. తన భూమిని కాపాడుకునేందుకు పోరాటం చేసిన వ్యక్తి పండుగ సాయన్న అని భూస్వాములు, జమీందార్లపై పోరాటం చేసిన వ్యక్తి.. పండగ సాయన్న అని ప్రశంసించారు. దొరలు ఆక్రమించిన భూములను పేదలకు పంచిపెట్టారని,పోరాటం ద్వారా పండుగ సాయన్న ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పండుగ సాయన్న కుటుంబసభ్యులకు అండగా ఉంటామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.మొదటిసారి బిసిల లెక్క తేల్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కులగణన రేవంత్ చేశాడు అని కొందరు లెక్కలకు దూరంగా ఉన్నారని, కొందరు లెక్క తప్పు ఉంది అంటున్నారని ఆరోపించారు. లెక్కలోకి రానివారి వివరాలివ్వండి కలుపుదామని, ఏ కులం వారైనా లెక్క తక్కువ ఉంది అంటే వివరాలివ్వండి కలుపుదాం అని సూచించారు. గంగపుత్రుల అపోహాలేంటో తెలుసుకోండి అని రేవంత్ సూచించారు. ఎస్సి వర్గీకరణ అమలు చేసింది తామేనని, కులగణన చేసింది తామేనని, ఆత్మ గౌరవాన్ని నిలబెట్టింది తామేనని రేవంత్ పేర్కొన్నారు. తనకు వయసు, ఓపిక ఉందని..ఫామ్ హౌస్ పడుకోనని అన్నారు. తనకు అవకాశం ఉంటే తన కుర్చీ చుట్టూ బలహీనవర్గాలను కూర్చోబెట్టుకునే ఆలోచన తనదని, పేదలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ కడితే..మనం ఫ్యూచర్ సిటీ కడుతున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## కులమతాలకు అతీతంగా కలిపే వేదిక.. అలాయ్ బలాయ్

హైదరాబాద్, అక్టోబర్ 22: కులమతాలు, రాజకీయాలు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చే కార్యక్రమమే అలాయ్ బలాయ్ అని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తుల మధ్య ఎన్ని భిన్నాభిప్రాయాలు, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి ఆత్మీయంగా కలుసుకోవాలని, ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకోవాలని పిలుపునిచ్చారు. స్నేహ భావం, ఐక్యతను పెంపొందించడమే అలాయ్ బలాయ్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విజయ దశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఈ పండుగ స్ఫూర్తితో సమాజంలో సోదరభావం, సామరస్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. వ్యక్తిగత అభిప్రాయాలు, రాజకీయ విభేదాలు ఏవైనా.. పండుగల వేళ అందరూ కలిసి ఆనందాన్ని పంచుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం




అందిస్తుందని వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ అభివృద్ధి చెందాలని బండారు దత్తాత్రేయ ఆకాంక్షించారు. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని.. ప్రాంతీయ భేదాలకు తావులేకుండా ఐకమత్యంతో ప్రగతి సాధించాలని అన్నారు. ఈసారి 'నషా ముక్త్ భారత్.. వికసిత్ భారత్' నినాదంతో అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణంతో పాటు అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పండుగలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా సమాజానికి మంచి సందేశాన్ని అందించే వేదికలుగా నిలవాలని ఆయన అభిప్రాయపడ్డారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ, పరస్పర ప్రేమాభిమానాలను పంచుకుంటూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

## ఏఐపీసీ చైర్మన్ మధుయాష్కి గౌడ్‌కు ఘన సన్మానం

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నేతల సమక్షంలో శాలువాతో సత్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 22:ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్



(ఏఐపీసీ) చైర్మన్‌గా నియమితులైన మాజీ పార్లమెంట్ సభ్యుడు మధుయాష్కి గౌడ్‌ను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం శంషాబాద్ లోని మల్లిక కన్వెన్షన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, టీ. రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు దారాసింగ్ జాదవ్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జులు, కార్పొరేషన్ చైర్మన్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో మధుయాష్కి కీలక పాత్రఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మధుయాష్కి గౌడ్ రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా పనిచేశారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయనకు ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున మధుయాష్కి గౌడ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

## 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది..

రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించినట్టు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసి



న మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇది కాలం తెచ్చిన కరువు కాదని మేం గతంలో కూడా చాలాసార్లు చెప్పామన్నారు.. ..10 నెలల క్రితమే ఎల్‌నినో వస్తుందని కరువు పరిస్థితులు ఏర్పడుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలను హెచ్చరించారు. కానీ మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోయి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది.. పత్తి లాంటి పంట కనీసం దిగుబడి కాదు.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.పత్తి దిగుబడి బాగా తగ్గిపోయి ఎకరాకు 2-3 క్వింటాళ్లు కూడా రానట్వంటి పరిస్థితి ఉన్నది. పత్తి దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు హరీశ్ రావు.. 10-12 లక్షల ఎకరాల్లో పంటలు బాగా ఎండిపోతున్నాయి. ఇప్పటికే అనేక జిల్లాల్లో ప్రజలు తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పక్క రాష్ట్రాలు ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించాయి. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాలు తక్షణ ఆర్థిక సాయాన్ని ప్రకటించి రైతాంగానికి అందిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం జిల్లా కలెక్టర్లకు నిధులు విడుదల చేస్తున్నారు.. కానీ ఇంతవరకు మన తెలంగాణ ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించలేదు.. తక్షణ ఆర్థిక సాయం ప్రకటించలేదు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదు.. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో ఫెయిల్ అయిపోయారన్నారు. ఇయ్యాళ్ల కొందామంటే కరెంట్ లేదని రేవంత్ రెడ్డి బీద అరుపులు మాట్లాడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు.

## ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత నాది

హైదరాబాద్, అక్టోబరు 22: తమ ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత తనదని తెలంగాణ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని.. వారు విశ్వాసనీయమైన వారని కొనియాడారు. భూస్వాములు పేదల భూములను ఆక్రమిస్తే పండుగ సాయన్న ఎదురుతిరిగారని చెప్పారు. పండుగ సాయన్నను అన్యాయంగా హత్య చేశారని.. ఆయన చనిపోయి వందేళ్లు దాటినా నేటికీ నాట్లు, కోతల సమయంలో పండుగ సాయన్న పాటలు వినిపిస్తున్నాయని తెలిపారు.

**పండుగ సాయన్న పేదలకు అండగా నిలిచారు..**

సాయన్న ప్రజలకు ధాన్యం పంచడవే కాదని, పేద నాడు ఎన్టీఆర్ హయాంలో రూ.2లకు కిలో బియ్యం ఇస్తే.. తాము ఇప్పుడు సన్నబియ్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 3.48 కోట్ల మందికి నేడు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లో పండుగ సాయన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని, మాట్లాడారు. నిజాం హయాంలో దొరలు.. పేదల భూములను ఆక్రమిస్తుంటే వారికి అండగా పండుగ సాయన్న నిలిచారని ప్రశంసించారు. దొరలకు వ్యతిరేకంగా తాను ఓ దళాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం చేశారని కొనియాడారు. ఆయనను నిజాం పోలీసులు అరెస్టు చేస్తే నాటి వనపర్తి మహారాణి పెద్దఎత్తున నిధులు చెల్లించి విడిపించారని తెలిపారు.

**మా ప్రభుత్వం కులగణన చేపట్టింది..**

బ్రిటిష్ హయాంలో కులగణన చేశారని.. వందేళ్ల తర్వాత తమ ప్రభుత్వం కులగణన చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. కులగణన చేసినందుకనే ఈ రోజు బలంగా ప్రతి కులం.. తమ గళం వినిపిస్తోందని అన్నారు. ఎవరైనా కులగణనలో తమ జనాభా తక్కువగా ఉందని భావిస్తే పూర్తి వివరాలిస్తే లెక్కలను సవరిస్తామని చెప్పారు. లెక్కలు లేనందునే ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్చలేకపోయారని అన్నారు. ఈ అంశంపై వచ్చే క్యాబినెట్ భేటీలో చర్చిస్తామని మాటిచ్చారు. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి, పూర్తిస్థాయిలో అధ్యయనం చేయిస్తామని వెల్లడించారు. ఈ అంశంపై ఇతర కులాలకు ఉన్న అపోహలు, అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉందని తెలిపారు.

# సంపాదకీయం

## ముందుచూపు లేని పాలన

శాస్త్రీయ ప్రణాళికలు, ముందస్తు దార్శనికత లేని అధికార పీఠాలు తీసుకొనే ఒకే ఒక్క తప్పుడు నిర్ణయం కోట్లాది మంది ప్రజల నోటికాడ కూడును లాగేస్తున్నది. దశాబ్దాల పోరాటాల తర్వాత స్వయంపాలనలో సగర్వంగా తలెత్తుకున్న తెలంగాణ వ్యవసాయ రంగానికి నేడు మళ్లీ అలాంటి తీవ్రమైన గ్రహణమే పట్టుకున్నది. వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం చూపిస్తున్నదనే అంచనాలను సాకుగా చూపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 'వరి సాగు చేయవద్దు' అంటూపరోక్షంగా జారీ చేస్తున్న ఆంక్షలు, ఉచిత సలహాలు సంచలనం సృష్టిస్తున్నాయి. వర్షాలు తక్కువగా పడతాయనో, లేదా ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు తగ్గుతాయనో భయపడి రైతులకు 'క్రాప్ హాలిడే' (పంటల విరామం) ప్రకటించమనే సలహాలు ఇవ్వడం బాధ్యత గల ప్రభుత్వం చేయాల్సిన పనికాదు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి, విపత్తు నిర్వహణ ద్వారా రైతాంగానికి ధైర్యాన్ని నూరిపోయాల్సిందిపోయి అసలు పంటలే వేయవద్దని శాసించడం బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో..ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డెల్టా ప్రాంతాలు, తెలంగాణ పల్లెలు 'క్రాప్ హాలిడే' కన్నీళ్లను చూశాయి. నేడు మళ్లీ అదే పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేళ, సరిగ్గా అవే దుస్థితులు, ఆనాటి చీకటి రోజులే తెలంగాణ మట్టిపై పునరావృతం అవుతుండటం తీవ్రంగా ఖండించాల్సిన అంశం. తెలంగాణ నేలలో వరి కేవలం ఒక పంట మాత్రమే కాదు; అది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, రైతు జీవన విధానం, నిరుపేద కూలీల ఉపాధికి మూలాధారం. కృష్ణా, గోదావరి నదుల పరివాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టులు, చెరువులు, కాలువలతో పాటు భూగర్భజల వనరులు, విద్యుత్తు కనెక్షన్లపై ఆధారపడి కోట్లాది ఎకరాల్లో రైతులు ధాన్యాన్ని పండిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పలు పథకాల అమలుతో 2023-24లో 168.75 లక్షల మెట్రిక్ టన్నుల వరిని ఉత్పత్తి చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలను వెనక్కి నెట్టి ఈ ఘనత సాధించింది. 2022-23 కాలానికి రెండోస్థానంలో ఉన్న రాష్ట్రం, 2023-24లో రికార్డు స్థాయి దిగుబడితో నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకున్నది. ఇది కేసీఆర్ సాధించిన ఘనత. దేశవ్యాప్తంగా మొత్తం వరి ఉత్పత్తిలో తెలంగాణ వాటా దాదాపు 12.5% కావడం విశేషం. ఇటువంటి అపారమైన దిగుబడులు సాధిస్తున్న గడ్డపై, ఒక్క కాలం పాటు వరి పంట వేయవద్దని ప్రభుత్వం స్పష్టం చేస్తే, దాని ప్రభావం కేవలం తెలంగాణపైనే కాదు, మొత్తం దేశ ఆహార భద్రతపై ప్రతికూలంగా పడుతుంది. వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ముప్పు ఆకస్మికంగా ఊడిపడినవి కావు. వాతావరణ శాఖలు, అంతర్జాతీయ సంస్థలు నెలల ముందే దీనిపై ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తాయి. మరి ప్రభుత్వం ఏం చేసింది? గోదావరి నది పక్కనే పుష్కలంగా నీటి ప్రవాహాలు ఉన్నప్పటికీ సమయానికి ఎత్తిపోయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ముఖ్యంగా కాళేశ్వరం నెట్‌వర్క్‌లోని కన్నెపల్లి (మేడిగడ్డ) పంపింగ్ స్టేషన్‌తోపాటు అన్నారం, మేడారం బరాజ్‌ల వద్ద పంపులను నడపకపోవడం సర్కార్ చేసిన పెద్ద తప్పు. అదేవిధంగా దేవాదుల ఎత్తిపోతల పథకం, మిడ్ మానేరు, లోయర్ మానేరు జలాశయాలను పూర్తిస్థాయిలో నింపలేకపోయారు. వీటితోపాటు నీటిని నిల్వ చేసే అతిపెద్ద జలాశయాలైన మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌కు పంపింగ్ చేయకుండా ఖాళీగా ఉంచారు. ఎగువన ఉమ్మడి ఆయకట్టుకు లబ్ధి చేకూర్చే శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా పునరుజ్జీవ పథకం ద్వారా నీటిని తోడటంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించి ఈ ప్రభుత్వం పాపం మూట కట్టుకున్నది. వేసవి రాకముందే జలాశయాలు ఎండిపోవడానికి, సాగునీరు అందక చేలు ఎండిపోవడానికి కాంగ్రెస్ పాలకుల అనాలోచిత నిర్ణయాలే కారణం. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల నేడు కరెంట్ కోతలు, సాగునీటి కొరత, తాగునీటి ఎండమావులు ఎదురవుతున్నాయి. విపత్తు నిర్వహణలో ప్రభుత్వాలకు నైపుణ్యం ఉండాలి. కానీ, సంక్షోభాన్ని పరిష్కరించే దిశగా అడుగులు వేయాల్సిందిపోయి, నేరుగా 'వరి వేయకండి' అని ఆర్డర్లు జారీ చేయడం పాలకుల చేతకానితనానికి నిదర్శనం. రాష్ట్రంలో ఒకవేళ వరి సాగును నిలిపివేస్తే..అది కేవలం వ్యవసాయ రంగానికే కాకుండా సమస్త సమాజంపై తీవ్ర ప్రభావం చూపే గొలుసుకట్టు విపత్తుకు దారితీస్తుంది. ప్రాథమికంగా వరి సాగు బంద్ అయితే రాష్ట్రంలో ఆహార ధాన్యాల కొరత తీవ్రంగా ఏర్పడుతుంది. దీని ఫలితంగా ద్రవ్యోల్బణం అమాంతం పెరిగి, బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు అడ్డూ అదుపు లేకుండా ఆకాశాన్నంటే అవకాశం ఉన్నది. వరి సాగును నమ్ముకొని జీవించే లక్షలాది మంది వ్యవసాయ కూలీలకు ఉపాధి పూర్తిగా కోల్పోయే దుస్థితి వస్తుంది. పనిలేక గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు జీవనోపాధి కోసం పెద్ద ఎత్తున వలసలు పెరగడంతో పాటు, పేదల బతుకులు ఆకలిచావుల అంచుకు చేరుకుంటాయి. పంటలు పండక రైతులకు సరైన గిట్టుబాటు రాకపోవడం వల్ల వారు తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోతారు. రైతుల చేతిలో డబ్బులు లేకపోవడంతో గ్రామీణ కొనుగోలు శక్తి పూర్తిగా క్షీణించి, స్థానిక వ్యాపారాలు, మిల్లులు, రవాణా రంగాలు మూతపడి సమగ్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థే కుప్పకూలే ప్రమాదం ముంచుకొస్తుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే, నిషేధాలు విధించడం మానుకొని, తక్షణమే ప్రత్యామ్నాయ ప్రణాళికలను యుద్ధప్రాతిపదికన అమలుచేయాలి.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశంలో కొలన్ హన్మంత్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా (జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి):అక్టోబర్ 22:మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శంషాబాద్‌లోని మల్లిక కన్వెన్షన్‌లో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎన్నికల సమన్వయ సమావేశానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఉమ్మడిమహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎన్నికల సమన్వయకర్తగా నియమితులైన జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు పట్టభద్రుల ఓటర్లను సమన్వయం చేయడం, ఎన్నికల ప్రచార ప్రణాళికను రూపొందించడం, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయంతో పనిచేయడం తదితర అంశాలపై చర్చించారు. సమష్టి కృషితో ఎన్నికల ప్రచారం×ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటర్లను నేరుగా కలిసి పార్టీ విధానాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జులు, డీసీసీ సభ్యులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, మైనారిటీ విభాగాల నాయకులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఎన్‌ఎస్‌యూఐ, ఐఎన్‌టీయూసీ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీ భవిష్యత్తు నీ చేతుల్లోనే!

నీ గతం ఎలా ఉన్నా సరే, గాయాలతో నిండిన గాథైనా సరే,
ఓటములతో కుంగిపోయిన అధ్యాయమైనా సరే, అది నీ జీవితానికి అంతిమ తీర్పు కాదు!
నిన్నటి కన్నీళ్లు నీ బలహీనతకు చిహ్నాలు కావు, నీ అంతరంగ పోరాటానికి సాక్ష్యాలు!
గతించిన కాలపు గాయాలను తలచుకుంటూ, వర్తమానపు విలువైన క్షణాలను వృథా చేయకు!
విధి రాసిన గీతలను నిందిస్తూ కూర్చోకు, నీ సంకల్పంతో కొత్త చరిత్రను లిఖించు!
పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నా, పట్టుదలతో నీ ప్రయాణాన్ని కొనసాగించు!
పడిపోయిన చోటే పరాజయానికి తలవంచకు, అక్కడి నుంచే విజయానికి పునాది వేయి!
నిన్ను తక్కువ చేసిన లోకానికి, నీ ఎదుగుదలతోనే సమాధానం చెప్పు!
నీ ఆలోచనలకు ఆశయాల రెక్కలను తొడుగు, నీ ప్రయత్నాలకు ఆత్మవిశ్వాసాన్ని జోడించు!
ప్రతి ఉదయాన్ని ఒక నూతన అవకాశంగా మలచి, ప్రతి అడుగునూ గమ్యం వైపు నడిపించు!
గతం నీకు అనుభవాలనిచ్చిన పాఠశాల మాత్రమే, భవిష్యత్తు నీ ప్రతిభను నిరూపించే వేదిక!
గుర్తుంచుకో… అద్భుతాలు ఆకాశం నుంచి రావు, అచంచలమైన సంకల్పం నుంచే ఆవిర్భవిస్తాయి!
నీ జీవితాన్ని మార్చే శక్తి మరెవరిలోనో లేదు, ఈ క్షణం నీ చేతుల్లోనే ఉంది!



నిన్నటి నువ్వు ఎలా ఉన్నావన్నది అనవసరం, రేపటి నువ్వు ఎలా ఉండాలన్నదే ముఖ్యం!
ఈ క్షణాన్ని సద్వినియోగం చేసుకో… నీ భవిష్యత్తును ఓ అద్భుతమైన చరిత్రగా మలచుకో!

**రచన : కె. మురళీమోహన్ రాజు, నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

## మరువలేని మనుషులు



నేను చీకటిలో చిక్కుకొని దిక్కుతోచని వేళ, నా దారిని వెతుక్కుంటూ అంధకారంతో పోరాడిన వేళ,
ఆశలన్నీ ఆవిరై నిరాశలు ఆవరించిన వేళ, నా గుండెలో ధైర్యదీపం వెలిగించడానికి వచ్చిన వారిని మరువలేను!
కన్నీళ్లే నా భాషగా మౌనమే నా తోడుగా ఉన్నప్పుడు, కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు,
నా కన్నీటి వెనుక దాగిన క్షోభను గుర్తించిన వారిని, నా మౌనవేదనకు ఓదార్పు పలికిన మనసులను మరువలేను!
ప్రపంచమంతా నన్ను నిర్లక్ష్యంగా చూస్తున్నప్పుడు, నా సామర్థ్యాన్ని సైతం సందేహించినప్పుడు,
నాలో ఇంకా నిప్పురవ్వ మిగిలే ఉందని నమ్మిన వారిని, నా ఆత్మవిశ్వాసానికి పునాదులు వేసిన వారిని మరువలేను!
నా పతనాన్ని చూసి పరిహసించిన జనసమూహంలో, నా పునరుత్థానాన్ని కాంక్షించిన అరుదైన హృదయాలను,
ప్రతిఫలాపేక్ష లేకుండా చేయూతనందించిన ఆత్మీయులను, నా జీవితపు చరిత్రలో చెరగని అక్షరాలుగా నిలుపుకుంటాను!
వెలుగులో నాతో నడిచేవారు ఎందరో ఉండవచ్చు, విజయపు వేదికపై అభినందించేవారు మరెందరో ఉండవచ్చు,
కానీ చీకటిలో నా చేయి పట్టినవారే నిజమైన ఆప్తులు, నా ఓటమిలో అండగా నిలిచినవారే ఆత్మబంధువులు!
కాలగమనంలో పరిచయాలు మరుగున పడిపోవచ్చు, దూరభారంతో అనుబంధాలు పలుచబడిపోవచ్చు,
కానీ నా చీకటిలో దీపమై నిలిచిన వారి ఋణాన్ని, నా చివరి శ్వాస వరకు నా హృదయం ఎన్నటికీ మరువదు!

**రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ జే ఎల్ బి హరిప్రియ కలెక్టరేట్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి పండుగ సాయన్న 174వ జయంతినీ కలెక్టరేట్ లో ఘనంగా నివాళులు అర్పించారు.**

గురువారం రెవిన్యూ అదనపు కలెక్టర్ జేఎల్ బి హరిప్రియ ,మహనీయులు పండగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పండుగ సాయన్న ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి, సామాజిక స్పృహ నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నిర్మల, కలెక్టరేట్ ఏవో సువర్ణ రాజు, ఇతర జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వేరోస్ డే వేడుకలు

కోదాడ,అక్టోబర్ 22: పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో స్వేరోస్ డే



వేడుకలను ఘనంగా నిర్వహించారు.. గురుకులాల సృష్టికర్త ఎస్సార్ శంకరన్ జన్మదినాన్ని స్వేరోస్వేరోస్డిగా జరుపుకుంటారు.. కోదాడలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య మాట్లాడుతూ ధ్యాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా అక్షరం ఆర్థికం ఆరోగ్యం ఆత్మగౌరం అనే నినాదంతో 2012లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచన విధానంలో నుండి ఆవిర్భవించిన స్వేరోస్ అణచివేయబడిన వర్గాలు అన్ని రంగాలలో ఆకాశమే హద్దుగా అభివృద్ధి చెందడానికి ఏర్పాటు చేయబడిందని, అణచివేయబడిన వర్గాల జీవితాలలో నూతన సాంకేతిక జీవన విధానాన్ని అలవాటు చేయడం, భవిష్యత్తు సవాళ్లను కూడా ఎదుర్కొనే విధంగా తయారు చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్వేరోస్ జెండాను ఎగురవేసి, ఎస్ఆర్ శంకరన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెరుకుపల్లి కిరణ్, చెడపంగు రవికుమార్, విజయనిర్మల, జ్యోతి రాణి,ఉపేందర్, రాకేష్ శివాజీ, వివిధ గ్రామాల స్వేరోస్ సభ్యులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జూటూరు కీర్తిరెడ్డి**

హైదరాబాద్ (జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి)::సాయినాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జూటూరు కీర్తిరెడ్డి ఆకాంక్షించారు. గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో బీజేపీ సీనియర్ మహిళా నాయకురాలు బంగారు శృతి నివాసంలో నిర్వహించిన శ్రీ సాయి నామ సంకీర్తన, భజన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. భక్తిపారవశ్యంలో ముంచెత్తిన భజనలుకార్యక్రమంలో



భజన మండలి సభ్యులు ఆలపించిన సాయిబాబా గీతాలు, నామ సంకీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన భజన కార్యక్రమం ఆహూతులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. భక్తులు సాయినాథుని నామస్మరణతో ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. జూటూరు కీర్తిరెడ్డికి ఘన సన్మానంఈ కార్యక్రమానికి హాజరైన జూటూరు కీర్తిరెడ్డికి బంగారు శృతి సాదరంగా స్వాగతం పలికి ప్రత్యే కంగా సన్మానించారు. సాయి నామ సంకీర్తన, భజన కార్యక్రమంలో కీర్తిరెడ్డి పాల్గొనడం పట్ల బంగారు శృతి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూటూరు కీర్తిరెడ్డి మాట్లాడుతూ సాయిబాబా బోధించిన ప్రేమ, సేవ, మానవత్వం, సమానత్వం వంటి సద్గుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. సాయినాథుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో పాటు బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు పండుగల సాయన్న

**సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాబిన్‌హుడ్ 174వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**

రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగల సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరై పండుగల సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి మాట్లాడుతూ, దాదాపు



150సంవత్సరాల క్రితం సమాజంలో చట్టపరమైన రక్షణలు పరిమితంగా ఉన్న సమయంలో నిజాం పాలనలోని నిరంకుశత్వం, భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల దౌర్జన్యాలను ఎదిరించి, పేదలు మరియు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన గొప్ప మానవతావాది పండుగల సాయన్న అని పేర్కొన్నారు. అణగారిన వర్గాలపై జరుగుతు న్న అన్యాయాలను సహించలేక, పేద ప్రజల కోసం పోరాడి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. స్వాతం త్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా సమాజంలో ఆర్థిక,సామాజిక అసమానతలు ఇంకా కొనసాగుతుండటం ఆందోళనకరమని ఆమె అన్నారు. ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతుండగా, పేదలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలంటే ప్రజాస్వామ్య పద్ధతుల్లో, చట్టాలకు లోబడి ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఐకమత్యం ఎంతో అవసరమని, అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జి. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, పండుగల సాయన్న 174వ జయంతిని నిర్వహించుకుంటున్నప్పటికీ, ఆయన ఆశయాలైన సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాలకు న్యాయం వంటి లక్ష్యాలు నేటికీ పూర్తిస్థాయిలో నెరవేరలేదని అన్నారు. పేద ప్రజల పక్షాన నిలిచి, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పండుగల సాయన్న మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం మెరుగోనిపల్లి గ్రామంలో సాయమ్మ, అనంతయ్య దంపతులకు ముదిరాజ్ కుటుంబంలో జన్మించారని ఆయన వివరించారు. చిన్నతనం నుంచే మల్లయుద్ధం, గ్రామీణ క్రీడల్లో పాల్గొంటూ దృఢమైన శరీరదారుఢ్యాన్ని పెంపొందించుకున్న సాయన్న, అప్పటి నిజాం పాలనలో భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, ఇతర ఆధిపత్య వర్గాల దోపిడీని, పేద ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాలను చూసి చలించిపోయారని తెలిపారు. పంటలు పండిన తర్వాత పేద రైతుల నుంచి బలవంతంగా పన్నులు వసూలు చేయడం, వారి భూములను లాక్కోవడం వంటి అన్యాయాలను ఎదిరించేందుకు సాయన్న తన స్నేహితులతో కలిసి ఒక దళాన్ని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. సంపన్నుల నుంచి దోచుకున్న సంపదను పేదలకు పంచడంతో పాటు, పేద ప్రజల వివాహాలకు బంగారం అందించి వారికి అండగా నిలిచేవారని వివరించారు. ప్రజల్లో సాయన్నకు పెరుగుతున్న ఆదరణను సహించలేని ఆధిపత్య వర్గాలు నిజాం పాలకులతో కలిసి కుట్రపూరితంగా ఆయనను హతమార్చాయని పేర్కొన్నారు. ధనవంతుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన బహుజన వీరుడు పండుగల సాయన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిపాలన అధికారి సునీల్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేశురాం, ముదిరాజ్ మహాసభ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు కాకి వేణుగోపాల్, కాకి లక్ష్మణ్, ఆనియన్ ముదిరాజ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎస్.ఆర్. శంకరన్

**1),అధికారం ప్రజల కోసం -- అభివృద్ధి అట్టడుగు మనిషి కోసం.**
**2), ప్రజల కోసం పనిచేయని అధికారం నిరార్థకం.. పేదల జీవితాల్లో వెలుగులు నింపని అభివృద్ధి అసంపూర్ణం!.**
**3),విఫలమైన విద్యావ్యవస్థ.. బలవుతున్న పేద విద్యార్థుల భవిష్యత్తు!**
**4),అణగారిన వర్గాల బిడ్డలకు విద్య అందించలేని వ్యవస్థలో మార్పు రావాలి!.**
**కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, గోపీనాథ్ కట్టెకోల.**

ఎల్ బీ నగర్, అక్టోబర్ 22:హస్తినాపురం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్.ఆర్. శంకరన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేస్తూ సమాజంలో పుట్టిన ప్రతి మనిషికి ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉందని పేదరికం కారణంగా ఏ –ఒక్కరు అవకాశాలకు దూరం కాకూడదని తన జీవితాన్ని సందేశంగా మలిచిన మహనీయుడు ఎస్.ఆర్. శంకరన్ .ఆయన జీవితం మనకు నేర్పిన గొప్ప పాఠం ఒక్కటే ప్రజల కోసం పనిచేయని అధికారం నిరార్థకం ..పేదల జీవితాల్లో వెలుగులు నింపని అభివృద్ధి అసంపూర్ణం!. ఎస్.ఆర్. శంకరన్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. విఫలమైన విద్యావ్యవస్థ.. బలవుతున్న పేద విద్యార్థుల భవిష్యత్తు!ఎస్.ఆర్. శంకరన్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న పాలకుల విధానాలు!సమాజంలో అట్టడుగు వర్గాలకు విద్య ద్వారానే సమాన అవకాశాలు కల్పించవచ్చని నమ్మి, పేదల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఎస్ .ఆర్ .శంకరన్ అని కొనియాడారు. నేటి విద్యావ్యవస్థ వైఫల్యాలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందని విద్య హక్కుగా ఉండాల్సిన చోట వ్యాపారంగా మారిందన్నారు. ప్రతిభకు ప్రాధాన్యం ఉండాల్సిన చోట ఆర్థిక స్థోమత నిర్ణయాత్మకంగా మారుతోంది. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాల్సిన చోట ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యాలు వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఒకవైపు కార్పొరేట్ విద్యాసంస్థల పోటీ, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, పరీక్షల నిర్వహణలో లోపాలు, ఫీజుల భారం, విద్యార్థులపై మానసిక ఒత్తిడి, ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ ? ఇవన్నీ విద్యారంగంలో సమూల



సంస్కరణలు అవసరమని స్పష్టం చేస్తున్నా. పేదల భవిష్యత్తు ప్రభుత్వం గాలికి వదిలేసి ప్రాముఖ్యత లేని పథకాలు అమలు చేస్తూ ప్రజలను వంచనకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాలలో తల్లిదండ్రుల దగ్గర డబ్బు లేకపోవడం వల్ల లక్షలాదిమంది విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోలేకపోతున్నారని పేదల కోసం నాణ్యమైన విద్య అందించలేని వ్యవస్థను అభివృద్ధి చెందిన విద్యావ్యవస్థగా ఎలా పరిగణించగలం అని నిలదీశారు. దీనికంతటికీ పాలకుల తప్పుడు విధానాలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ వైస్ చైర్మన్, కట్టెకోల గోపీనాథ్, యోగేష్ యాదవ్, వెంకటరమణ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గురువారం కొత్తగూడెం త్రీ




టౌన్ పోలీస్ స్టేషన్‌లో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు పోలీస్ శాఖలోని వివిధ విభాగాల పనితీరు విధులు వాటి ప్రాధాన్యత గురించి అధికారులు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ మహిళలు బాలికల భద్రత కోసం చేపట్టే చర్యలు వేధింపుల నివారణ ఫిర్యాదుల స్వీకరణ బాధితులకు అందించే సహాయం గురించి వివరించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం మానవ అక్రమ రవాణాను అరికట్టడం అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడంలో నిర్వహించే పాత్రను వివరించారు. భరోసా కేంద్రం ద్వారా మహిళలు బాలికలు చిన్నారులపై జరిగే నేరాలకు సంబంధించి బాధితులకు అందించే సహాయం కౌన్సెలింగ్ అవసరమైన సహాయక సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ మహిళల భద్రత కోసం చేపట్టే కార్యక్రమాలు మహిళలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తీసుకునే చర్యలను వివరించారు. ఫింగర్ ప్రింట్ విభాగం క్లూస్ టీమ్ నేరస్థలాల్లో లభించే ఆధారాలను సేకరించడం వేలిముద్రల ఆధారంగా నేర పరిశోధనలో కీలక సమాచారాన్ని గుర్తించడం శాస్త్రీయ ఆధారాల ద్వారా కేసుల దర్యాప్తులో సహకరించే విధానాన్ని వివరించారు. అదేవిధంగా బాంబ్ డిస్పోజల్ టీమ్ వారు ఉపయోగించే పరికరాలు ప్రమాదాలను నివారించేందుకు తీసుకునే జాగ్రత్తలు డాగ్ స్క్వాడ్ సహాయంతో నేరాల పరిశోధన వంటి పలు అంశాలను వివరించారు. కమ్యూనికేషన్ విభాగం సమాచార వ్యవస్థ నిర్వహణలో పోషించే పాత్రను ఉపయోగించే పరికరాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖలో వినియోగించే పరికరాలు నేర పరిశోధనలో ఉపయోగించే సాంకేతిక విధానాలు భద్రతా చర్యల గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. విద్యార్థులు పోలీస్ శాఖ పనితీరును దగ్గరగా తెలుసుకోవడంతో పాటు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని మహిళలు బాలల భద్రతకు సంబంధించిన అంశాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సిఐలు శ్రీనివాస్, రాము, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, యాసీన్, ఎస్సైలు శ్రీనివాస్, అరుణ, రమాదేవి, పోలీస్ అధికారులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

జ్యోతి ప్రభంజనం, కామారెడ్డి, అక్టోబర్ 22:ధైర్యసాహసాలు, ప్రజా పోరాటాలకు ప్రతీకగా నిలిచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ముఖ్య అతిథిగా హాజరుకాగా, కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, సహాయ బీసీ అభివృద్ధి అధికారి మామిండ్ల చక్రధర్ పండుగ సాయన్న సేవలు, పోరాటాలను స్మరించుకుంటూ, ఆయన చరిత్రను భావితరాలకు తెలియజేయడంతో పాటు సమానత్వం, ఆత్మగౌరవం,సామాజిక చైతన్యాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్ ముదిరాజ్,మాజీ జడ్పీటీసీ నంద రమేష్ ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గజ్జల భిక్షపతి ముదిరాజ్,పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కల్ల గంగారాజం ముదిరాజ్,కౌన్సిలర్లు కల్ల గణేష్ ముదిరాజ్,



భాను ప్రసాద్ ముదిరాజ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీలా నాగరాజు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య, ఒడ్డెర ఎల్లయ్య, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి నాగరాజు, నరేష్, పవన్, సునీత, స్వామి, శాంతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించాలి

**అక్రమాలను అరికట్టి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలి**
**హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి**



జ్యోతి ప్రభంజనం, హైదరాబాద్ ప్రతినిధి:డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అక్రమాలను అరికట్టి, నిజమైన పేదలకు న్యాయం జరిగేలా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరుతూ హైదరాబాద్ మహానగర పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గురువారం తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎల్బీనగర్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఉప్పల్, మహేశ్వరం, అంబర్‌పేట నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఎమ్మెల్యేలు ఆరోపించారు. మంత్రులు, అధికారుల సిఫారసులతో లాటరీ విధానాన్ని పాటించకుండా ఇళ్లను కేటాయిస్తున్నారంటూ తమ వద్ద ఉన్న ఆధారాలను ప్రత్యేక కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఇందిరమ్మ కమిటీల ఎంపిక ప్రక్రియలో అధికార పార్టీ నాయకుల జోక్యం వల్ల నిజమైన పేదలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇళ్లు దక్కేలా నిష్పక్షపాతంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, నిజమైన పేదలకు దక్కాల్సిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అక్రమంగా లేదా అడ్డదారుల్లో ఇతరులకు కేటాయిస్తే సహించేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులతో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానంద, లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కులకై పోరాడిన యోధుడు కొమరం భీమ్

**బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా కొమరం భీమ్ జయంతి**

సూర్యాపేట, అక్టోబర్ 22:జల్ –జంగిల్– జమీన్ అంటూ నినదించి ఆదివాసుల హక్కులకై పోరాడిన వీరుడు కొమరం భీమ్ అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలో ఆదివాసి వీరుడు కొమరం భీమ్ 126వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధనుంజయ నాయుడు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలలో ఆదివాసులపై అడవిలోకి వెళ్లకూడదని, పశువులు మేపకూడదని పోడు వ్యవసాయం చేయకూడదని అంటూ ఎన్నో ఆంక్షలు విధించగా, కొమురం భీమ్ వ్యతిరేకించి సుమారు 12 గ్రామాలలో సొంత గోండు రాజ్యం ఏర్పాటు చేసుకొని పోరాటం చేసి తన వర్గ ప్రయోజనాల కొరకు చివరి శ్వాస వరకు పోరాడిన యోధుడని ఒక నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో కొమరం భీమ్ ను చుట్టుముట్టి వంటరిని చేసి కాల్చి చంపారని ఈనాటికి గోండు సమాజంలో దేవుడిగా పూజిస్తారని ఆయన పేరు మీద ఒక జిల్లాను ఏర్పాటు చేశారని అలాగే ట్యాంక్ బండ్ పై మరియు జోడేఘాట్లో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేశారని



ఆయన తెలిపారు యూపీఏ వన్ ప్రభుత్వనీ ఉన్నప్పుడు కామన్ మినిమం ప్రోగ్రాం లో భాగంగా వాపక్షాల సూచన మేరకు అటవీ హక్కుల చట్టం వచ్చిందని అందుకు పూర్తి కొమరం భీమ్ ఇచ్చిన జల్ జంగల్ జమీన్ పిలుపే కారణమని గుర్తు చేశారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్, ఇన్సాఫ్ నాయకుడు ఎస్.కె సైదా కాశీం, రహీం, షరీఫ్, మెహబూబీ,తదితరులు పాల్గొన్నారు

# బలహీనత ? మదం!

అత్యంత బలవంతుడైన రాజుకు సైతం, అహంకారమే అవుతుంది పతనానికి హేతువు!
అపారమైన అధికారమున్నా, అంతులేని సంపదున్నా, మదాంధత ఆవహిస్తే మిగిలేది శూన్యమే!
శౌర్యశిఖరాలు అధిరోహించినా, విజయదుందుభులు మ్రోగించినా, వివేకదీపం ఆరిపోయిన క్షణాన, విధి సైతం విరుద్ధమై నిలుస్తుంది!
గర్వం గగనాన్ని తాకితే పతనం పాతాళంలోనే, అహంకారం హద్దులు దాటితే అవమానం అంచుల్లోనే!
తలపొగరుతో విర్రవీగే వ్యక్తికి, కాలగమనమే కనువిప్పు కలిగిస్తుంది!
బలముందని బలహీనులను బాదిస్తే, అధికారముందని అమాయకులను అణచివేస్తే,
న్యాయమనే నిప్పుకణం నిశ్శబ్దంగా ఉన్నా, ధర్మాగ్ని దహించే దినం దూరంలో ఉండదు!
మదమనే మాయాజాలంలో మునిగిన మనిషి, మానవత్వపు మహోన్నత విలువలను మరచిపోతాడు!
పొగడ్తల పరదాల వెనుక పొంచివున్న ప్రమాదాన్ని, ప్రశంసల మత్తులో పసిగట్టలేకపోతాడు!
ధైర్యం విజయానికి దారిచూపే దివ్యాయుధం, వినయం వ్యక్తిత్వానికి వన్నెతెచ్చే ఆభరణం!
పౌరుషం పరాక్రమంతో ప్రకాశించాలి, ప్రాభవం పరహితంతో పరిమళించాలి!
గెలుపు గర్వాన్ని పెంచితే అది గండమే, ఓటమి ఓర్పును నేర్పితే అదే వరమే!
తనను తాను జయించినవాడే నిజమైన విజేత, తన మదాన్ని జయించినవాడే మహోన్నతుడు!
సింహాసనాల వైభవం శాశ్వతం కాదు, సిరిసంపదల సౌభాగ్యం సదాకాలం నిలవదు!



కాలచక్రం కదిలితే కిరీటాలు నేలరాలతాయి, కర్మఫలాలు ఎదురైతే అహంభావాలు అంతరిస్తాయి!
గుర్తుంచుకో మానవా గర్వం నీ గమనాన్ని కూల్చుతుంది, ధైర్యం నీ గమ్యాన్ని చేరుస్తుంది!
వినయంతో ఎదిగినవాడి వైభవం చిరస్థాయిగా నిలుస్తుంది, మదాన్ని జయించినవాడి మహనీయత చరిత్రలో నిలిచిపోతుంది!

**రచన : అందే శ్రీనివాస్‌యస్.**
**వి.ఆర్.స్కూలు కరస్పాండెంట్, నెల్లూరు**

# యువత ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఆదరణ సొసైటీ ఫౌండర్, ప్రెసిడెంట్ జాడి మాధవరావు పిలుపు**

రంగా రెడ్డి (జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి):జిల్లా,:గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఉచిత నైపుణ్య శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి సాధన దిశగా ముందడుగు వేయాలని ఆదరణ సొసైటీ ఫౌండర్, ప్రెసిడెంట్ జాడి మాధవరావు పిలుపునిచ్చారు. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా చేయడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా ఆదరణ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమర్జెన్సీ కేర్ అసిస్టెంట్, సీఎస్ఎస్‌డీ అసిస్టెంట్ కోర్సుల్లో ఆరు నెలలపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు.శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్‌తోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు, స్పోకెన్ ఇంగ్లిష్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాల్లో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందించడంతోపాటు ఆసుపత్రుల్లో ఉద్యోగావకాశాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు.18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల అర్హులైన గ్రామీణ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మాధవరావు సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వృత్తి నైపుణ్య శిక్షణ పొందలేకపోతున్న నిరుద్యోగ యువతకు ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకుని, శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు.గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యవంతులుగా



ఎదగడంతోపాటు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కుటుంబాలకు అండగా నిలవాలని జాడి మాధవరావు ఆకాంక్షించారు.ఆసక్తి గల వారు మరింత సమాచారం కోసం ఆదరణ సొసైటీచిరునామా: రోడ్ నంబర్ 2, కృష్ణానగర్ కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్. 8008005535, 9346005469లకు సంప్రదించాలని సూచించారు.

# కురుమ యువ చైతన్య సమితి మండల కోశాధికారిగా కనకల లింగస్వామి

**ఘనంగా సన్మానించి అభినందించిన జాజుల శ్రీనివాస్ గౌడ్**



జ్యోతి ప్రభంజనం,మునుగోడు,ప్రతినిధి, అక్టోబర్ 22:కురుమ యువ చైతన్య సమితి మండల కోశాధికారిగా ఎన్నికైన కనకల లింగస్వామి కురుమకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు కనకల లింగస్వామి కురుమను అభినందించారు. కురుమ యువ చైతన్య సమితి ద్వారా యువత ఐక్యతకు, సమాజ అభ్యున్నతికి, ప్రజాసేవకు ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుల్లి శంకర్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కొండూరు నర్సింహ్మ, కందుల బాలరాజు, కందుల లింగస్వామి, మాజీ సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ, గౌడ సంఘం అధ్యక్షుడు కందుల ప్రభాకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర రెడీబ్రిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్జ నర్సింహ్మ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామా రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**పార్టీ శ్రేణులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు**

రంగారెడ్డి జిల్లా (జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి):అక్టోబర్ 22:రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పట్టభద్రులు, ఉద్యోగుల మద్దతు కూడగట్టాలని సూచించారు.రాబోయే మహబూబ్‌నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని శంషాబాద్‌లోని మల్లిక కన్వెన్షన్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక,



సమన్వయ సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ ఎన్నికల ప్రచారానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులు, ఉద్యోగులను నేరుగా కలిసి పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని పేర్కొన్నారు. సమన్వయంతో ముందుకు సాగాలిఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని, ప్రతి మండలం, డివిజన్‌లో సమన్వయంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



కోరారు.ఈ సమావేశంలో ఏఐసీసీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, టీ. రామ్మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మనోహర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి పాల్గొన్నారు. వివిధ నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జులు, మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు దారాసింగ్ జాదవ్, పీసీసీ నాయకులు, జిల్లా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు, వివిధ కమిటీల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పెద్ద కిష్టాపురంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభం

**ప్రారంభించిన సర్పంచ్ గంగావత్ రాంసింగ్ నాయక్**

గార్ల మండల పరిధి పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నవోదు ప్రక్రియను సర్పంచ్ గంగావత్ రామ్ సింగ్ నాయక్ ప్రారంభించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ విషయాను సారం ఖమ్మం, వరంగల్, నల్గొండ, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియను పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గురువారం శ్రేణులతో కలిసి ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నవంబర్ 6లోగా పట్టభద్రులందరూ పట్టభద్రుల ఓటర్ల జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమైన ఓటును సద్వినియోగం చేసుకునేందుకు పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల గ్రాడ్యుయేట్స్ ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను చేసుకోవాలన్నారు, 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన ఏదైనా ఇంజనీరింగ్ డిప్లమా పూర్తయి ఉండాలన్నారు. పాస్పోర్ట్ సైజ్ ఫోటో, డిగ్రీ ప్రొవిజినల్,



ఎస్ ఎస్ సి మెమో, ఎలక్షన్ ఎపిక్ కార్డు నెంబర్, సెల్ నెంబర్, ఆధార్ కార్డ్, తదితర సంబంధిత ధ్రువీకరణ పత్రాల పై గెజిటెడ్ సంతకం చేయించి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో సకాలంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ రమేష్ హరి వెంకన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు






printed and published by Rapolu Lingaswamy,onbehalf of printed at SMILYS ONLINE 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana Editor: Rapolu Lingaswamy.pone:9908103501, PRGI NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com